


# నవభూమి వరంగల్

అనుబంధం

16 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థ వంతంగా

# నిర్వహించాలి

- పోలింగ్ విధుల పట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలి
- ఎన్నికల్లో పీఓ ఏపీఓల ఓపీఓల పాత్ర ఎంతో కీలకం
- జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి, రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 15** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడిజిల్లాలోని ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ,ఎన్నికల అధికారి, రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం (12) పోలింగ్ కేంద్రాలకు గాను(1,002)ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే ఒక రూట్కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామన్నారు. అందులో భాగంగా మొదటిరూట్లో జనగామ,లింగాలఘనపురం రఘునాథపల్లి మండలాలు%శీ%డగా, రెండవ రూట్ లో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలాలున్నాయన్నారు. మూడవ రూట్ పరిధిలో చిల్పూర్ ఘనపూర్ (స్టేషన్) జఫర్గడ్ మండలాలు రాగా, నాలుగవ రూట్ పరిధికి నర్మేట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాలు వస్తాయని వెల్లడించారు.ఈఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఓ, ఏపీఓ, ఓపీఓల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అందుకోసం(17)మంది పీఓలు(18) మంది ఏపీఓలు(37)మంది ఓపీఓలు(18) మంది మైక్రో అబ్జర్వర్లకు విధులు కేటాయించామని ఆన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓ,ఏపీఓ,ఓపీఓలుసమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులందరూ అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్సులో బ్యాలెట్ పేపర్తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈనెల27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి టోకెన్ నంబర్లు అందించి ఓటింగ్ వేయించాలన్నారు. బ్యాలెట్ జారీ, తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని తెలిపారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని, అలాగే ఓటర్లు ఓటుహక్కు వినియోగంలో పోలింగ్సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ రంగు పెన్తో పోటీలో ఉన్నఅభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తిపేరు ప్రక్కన1నుంచినంబర్లు వేయాలని నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు.పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టంచేశారు.ప్రతి బ్యాలెట్ పేపర్పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సును ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. వాటికి పకడ్బందీగా సీల్ వేయాలని, వెబ్ కాస్టింగ్తో ప్రతిపోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు.ఫార్మ్ -16, పేపర్ సీల్ అకౌంట్ లను అత్యంతజాగ్రత్తగా నమోదుచేయాలని సూచించారు.ఓటరుకుఎడమచేతిచూపుడు వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వాహనంలో సంబంధిత రూట్ ల ద్వారానే పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలాచూడాలన్నారు.ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకూడదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతకు ముందు పోలింగ్ విధులు, నిర్వహణ, పోలింగ్ అధికారులు నింపాల్సిన వివిధ ఫార్మ్ల గురించి, పోలింగ్ కేంద్రంలో కల్పించాల్సిన కనీస సదుపాయాలు, బ్యాలెట్ పేపర్లో ఓటరు మార్కింగ్, ఎన్నికల చట్టాల నియమనిబంధనలు, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానం, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన బాధ్యతలపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈశిక్షణ కార్యక్రమంలోఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

# ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పాలకుర్తి ఎమ్మెల్యే,మామిడాల యశస్వినిరెడ్డి**



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున నిర్వహించిన సంబరాల ర్యాలీలో పాలకుర్తి నియోజక కాంగ్రెస్పార్టీఇన్చార్జి అనుమాండ్ల. ఝాన్సీరాజేందర్ రెడ్డితో పాటుగిరిజనులతో కలసి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి పాల్గొని ఆటపాటలతో నృత్యం చేశారు. మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు సంత్ సేవాలాల్286వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సిరాజేందర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు.సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్మరించుకున్నారు. సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి గొప్పమార్గదర్శకులుగా, సమాజసాంస్కృతికఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవ చేసిన మహానుభావులని కొనియాడారు. సేవాలాల్ ఆదర్శాలు బోధనలు నేటితరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని,సమాజసమగ్ర అభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.అనంతరం, నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం, బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ సిద్దాంతాలు,సద్గుణాలు సమాజంలోసత్యం, ధర్మం,సమానత్వం స్థాపనకు దోహద వ డ తా య ు న్నా ర ు . ఈ కా ర్య క్ర మ ం లో బ ం జా రా ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు, నియోజకవర్గనాయకులు, వివిధమండలాల బంజారా నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ఫిబ్రవరి 15** ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలోని దర్గా హాజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హార్మనీ ఉర్సు ఉత్సవాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్య మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీకలని, అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపుకుని తమ కోరికలను నెరవేర్చుకుంటారని తెలిపారు. దర్గా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని దర్గా నిర్వాహకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జంగా రాఘవరెడ్డి

### తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 15** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని సత్య సాయి కన్వెన్షన్ హాల్లో తాటికొండకు చెందిన కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు రాపోలు అనిత మల్లారెడ్డిల కుమారుడు శివ చరణ్ రెడ్డి వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని శనివారం నూతనవధూ వరులను అక్షింతలతో ఆశీర్వదించారు

## మహబూబాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ తెలిపారు.నిన్న సాయంత్రం ఇరు వర్గాల మధ్య స్వల్ప ఉద్రిక్తత ఏర్పడినప్పటికీ, పోలీసులు సమయోచితంగా స్పందించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఈరోజు ఉత్సవాలు శాంతియుతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులు, ప్రజలకు అభినందనలు తెలిపారు.

### పరీక్షల సన్నద్ధత కార్యాచరణ

# ప్రణాళికను రూపొందించుకోవాలి

- ప్రతి క్షణాన్ని వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలి
- పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 15** 2024-25 పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.శనివారం, జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 2024-25 వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని విద్యార్థుల్లో ఉత్తేజాన్నికలిగించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా పది పరీక్షలకు31రోజుల వ్యవధి మాత్రమే ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఏబీసీడీ విభాగాల వారీగా సిలబస్ను పూర్తి చేసుకున్నది ఇప్పటి వరకు నేర్చుకుని చదివిందోక ఎత్తయితే పరీక్షలన్నీ పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు.ఈవార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరుసూత్రాలను తప్పని సరిగా అనుసరించాలని తెలిపారు. వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచి నిద్ర సాధన ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డీఎస్సిడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి అనిల్, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల వసతి గృహాలను

# పరిశుభ్రంగా ఉంచాలి

- గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలి
- చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించాలి
- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 15** గురుకుల వసతి గృహాలను పరిశు భ్రంగా ఉంచాలని జిల్ల అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఘన్పూర్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని అదనపు కలెక్టర్ శనివారం సంబందిత అధికారులతో కలసి సందర్శించారు.ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అధికారులతో సమావేశం అయ్యు నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.భోజనం పరిశీలించేందుకు వంటగదిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సౌకర్యం పరిశీలిస్తూ, మరుగు దొడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.లైబ్రరీని,ల్యాబ్ను సందర్శించి గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.తదనంతరం క్లాస్ రూములోని ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలసి తెలుసుకొని మాట్లాడారు.ప్రణాళికతో విద్యానభ్యసించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.అనంతరం కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీని ఆకస్మికంగాసందర్శించారు. రికార్డుల నిర్వహణను పరిశీలిస్తూ వంద శాతం పన్నుల వసూళ్లను చేపట్టాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎపిడిఓ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పోలీస్ అంజయ్యకు జాతీయ స్థాయి గౌరవం

**మహబూబాబాద్ ఫిబ్రవరి 15,నవభూమి:** మహబూబాబాద్ పోలీస్ అంజయ్య ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో రెండు నెలల పాటు ఎస్పీ రామకృష్ణ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. తన అద్భుతమైన ప్రతిభతో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చారు. ఫిబ్రవరి 10 నుండి 15 వరకు ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన పోటీల్లో, ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సెర్చ్ విభాగంలో అంజయ్య ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శించారు. వీవీఐపీ, వీఐపీ నివాసాల్లో ఎలాంటి హానికర వస్తువులు లేవని నిర్ధారించే విధానంలో ఆయన తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించి సిల్వర్ మెడల్ను గెలుచుకున్నారు. ఈ పురస్కారాన్ని ఝార?ండ్ ఐజీ ఎస్.కే. సిన్హా చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా, మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాద్ కేకన్, రిజర్వు డీఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది అంజయ్యను అభినందించారు.



## డీఎస్సీ-2008 నియామకంలో హెచ్ఆర్ఏ ప్రామాణికంగా తీసుకోకూడదు - టీపీటీఎఫ్



**మహబూబాబాద్ ఫిబ్రవరి 15, నవభూమి :** డీఎస్సీ-2008 ఆధారంగా నియమితులయ్యే ఉపాధ్యాయులను హెచ్ఆర్ఏ (హౌస్ రెంట్ అలవెన్స్) ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల పాఠశాలలకు కేటాయించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయం అనుచితమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే పునర్విచారించాలని అధికారులను కోరారు.శనివారం నిర్వహించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ఆర్ఏ ప్రాంతాల్లో నియామకం కాబడిన ఉపాధ్యాయులు కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నందున వారి నియామకంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. పైగా, వారు కేవలం బేసిక్ పే మాత్రమే అందుకుంటున్నందున, దూరప్రాంతాలకు తరలింపు జరిగితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు ఉద్యోగాన్ని వదిలే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపథ్యంలో, హెచ్ఆర్ఏ ప్రమాణంగా కాకుండా, అవసరమైన చోట ఖాళీలను పూరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పాపావత్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

### నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు ప్రారంభం

**తొర్రూరు-నవభూమి :** గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ప్రారంభించారు.ఈ పోటీలో వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలలోనే కాకుండా అన్ని విభాగాల్లో మంచి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలు నిర్వహించడం ఆనందకరమైన విషయమని,క్రీడాకారుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని,ఈ క్రీడలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, పీడీలు ప్రవీణ్ రెడ్డి నర్మదా మల్లయ్య సునీత జలకం శివకుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, పాల్గొన్నారు.





## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాస్టల్ సందర్శన







**మహబూబాబాద్, ఫిబ్రవరి 15 నవభూమి:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం మహబూబాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టళ్లను సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయన విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వసతి గృహాల నిర్వహణను సమీక్షించారు.ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్‌లోని డైనింగ్ హాల్ వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థి శశి మానేంద్రతో మాట్లాడి, సాయంత్రం అందించే స్నాక్స్, చదువుపై ఆయన అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్‌ను సందర్శించిన కలెక్టర్, డైనింగ్ హాల్ పరిశీలనతో పాటు విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపుల వద్ద ఉన్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని వెంటనే తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు.పదో తరగతి విద్యార్థులు ప్రభాస్, పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడిన కలెక్టర్, హాస్టల్‌లో అందుతున్న సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న ఆహారం, విద్యా పరిస్థితులపై వారితో చర్చించారు.వసతి గృహాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు సానిటేషన్ సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచిస్తూ, విద్యార్థుల అకడమిక్ ప్రగతికి సిబ్బంది కృషి చేయాలని ఆకాంక్షించారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్శనలో సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

◆ **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి**



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 15** జిల్లాలోని జఫర్ గడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో శనివారం నిర్వహి%శీ%చిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి ముఖ్యఅతిథిలుగా పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధని, ఊరి భౌగోళిక పరిమాణ నిర్మాణం పైన ప్రజలందరికి అవగాహనను కల్పించడం కోసమేనని ఈపండుగను చేస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండటం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని వెల్లడించారు. ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమని తెలిపారు. గ్రామ ప్రజలందరూసుభిక్షంగాఆయురారోగ్యాలతో ఉండాలనిపాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. త్వరలోనే ముదిరాజ్ కమ్యూనిటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మినీజాతర.. మొక్కులు చెల్లించకోనున్న భక్తులు

**ములుగు-నవభూమి :** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మల మినీ జాతర బుధవారం ప్రారంభం కానుంది. ఈనెల 15వ తేదీ వరకు ఈ జాతర జరుగుతుంది. భక్తులు వన దేవతలకు మొక్కలు చెల్లించకోనున్నారు. మేడారం ఊరిలోని గుడిలో మండమెలిగే పండగ ఆదివాసి సంప్రదాయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని పూజారులు అమ్మవార్ల మినీజాతర నిర్వహించనున్నారు. గుడిమెలిగే పండగను అంగరంగ వైభవంగా జరిపేందుకు సిద్ధమయ్యారు.మేడారం జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రాంతాలతో పాటు, ఛత్తీస్‌గఢ్ నుండి గుత్తి కోయలు, ఆదివాసీలుబీ జార?ండ్, మహారాష్ట్ర నుంచి గోండులు, కోయలు, లంబాడాబీ మధ్యప్రదేశ్ నుంచి బిల్లులు, రతీసాగర్ గోండులుబీ ఒరిస్సా నుంచి సవర ఆదివాసీలు కూడా పెద్ద ఎత్తున తరలివస్తారు. ప్రపంచంలో ఆదివాసీలు ఇంత పెద్ద ఎత్తున హాజరయ్యే వేడుక మరొకటి లేదు. ఆదివాసీలు కాకుండా ఇతర మత, వర్గ, వర్ణాల వారు కోట్లాదిగా హాజరయ్యే ప్రార్థనాలయాలు, పూజా స్థలాలు%-%శబరిమల, మక్కా, జెరూసలేం, కుంభమేళా, తిరుపతి వంటివి%-%ఉన్నాయి. కానీ ఏమాత్రం కనీస సౌకర్యాలు లేకుండా, దట్టమైన అటవీ ప్రాంతంలో, కేవలం కొయ్యలను కోయ దేవతలుగా భావిస్తూ పూజించడానికి కోటిన్నరమంది రావడం ప్రపంచంలోనే మరెక్కడా కానరాదు. అందుకే, దీనిని, అత్యంత అరుదైన జన జాతరగా భావించవచ్చు.ములుగు మన్నెంలో జాతరల సందడి ములుగు ఏజెన్సీలో జాతరల సందడి నెలకొంది. ఆదివాసీలు తమ ఇలవేల్పులను కొలుచుకొనే వేడుకలతో గూడేలు పండగ వాతావరణం సంతరించుకున్నాయి. తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క, సారలమ్మ చిన్నజాతర బుధవారం ప్రారంభం కానుంది. ఈ నెల 15 వరకు నాలుగు రోజులపాటు ఈ వేడుకలు కొనసాగనున్నాయి.

# బాధిత కుటుంబ సభ్యులకు చేయూత

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 13** జిల్లాలోని పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన తుడి నాగన్న ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం అమ్మచారిటబుల్ ట్రస్ట్ సబ్యులు పరామర్శించి, దాతలు ప్రముఖ వ్యాపారవేత్త కడుదుల మానస నిరంజన్ రెడ్డి పెళ్ళిరోజు సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం, కూరగాయలు,నిత్యావసర సరుకులు 1000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి, చిలకాని భాస్కర్, బండిపెల్లి మధు, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే,మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన గార్డెన్లోని వివాహ వేడుకల్లో శనివారం ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నూతన వధూవరులు సుఖ సంతోషాలతో కూడిన దాంపత్య జీవితం కుటుంబసౌభాగ్యంకలగాలనిఆకాంక్షించారు ఇలాంటి శుభ సందర్భాల్లో ప్రజల మధ్య ఉండటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు.. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు యువజన నాయకులు,మహిళా నాయకులు, బంధు మిత్రులు, వివాహానికి హాజరైన అతిథులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**కాటారం,ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్,కాటారం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కె ) యందు క్రాప్ లోన్ తీసుకున్న అటువంటి గంగారం గ్రామానికి చెందిన బొల్లం గణపతి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోవడం వలన అతని పేరు మీద సంఘం చేసినటువంటి ఇన్సూరెన్స్ డబ్బులు 1,00,000/- ఒక లక్ష రూపాయల చెక్కును తన కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా శనివారం రోజున అందజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కేడిసీసీ బ్యాంకు మేనేజర్ హరిరాం నాయక్, సూపర్వైజర్ రాజి రెడ్డి,స్టాఫ్ అసిస్టెంట్ భాస్కర్, తోటపల్లి తిరుపతి,బాపు రెడ్డి,రాంరెడ్డి,సంఘం సీఈఓ ఎడ్ల సతీష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో శనివారం పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో పెద్దఎత్తుననిర్వహించినసంబరాల ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు పాల్గొని ఆటపాటలతో ప్రజలను ఉత్తేజ పరిచారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు పెనుగొండ రమేష్, డాక్టర్ మేడారపు సుధాకర్, కామారపు సునీల్, జిల్లామాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదార్, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, గుడ్ల వెంకన్న, అనుముల అంజిరావు,మార్గం సందీప్ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ



**కాటారం,ఫిబ్రవరి 15 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల ప్రకారం రాబోయే ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కాటారం మండలంలో ఉన్నటువంటి 11 ఎంపీటీసీ స్థానాలకు గాను 57 పోలింగ్ కేంద్రాలను గుర్తించి శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ అడ్డూరి బాబు సిబ్బందితో కలిసి ప్రచురించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** ఇటీవలే వెన్ను నొప్పితో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొంది హైదరాబాద్లోని స్వంత గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు పరామర్శించినారు. ఈసందర్భంగా వారి ఆరోగ్యం పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకర్యక్రమంలో మాజీ మంత్రి తాటికొండ.రాజయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డిలు పాల్గొన్నారు.



# టిఎస్ జేయు ఉపాధ్యక్షుడిని సత్కరించిన జర్నలిస్టులు



**కాటారం,ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎస్ జేయు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అరిగెల జనార్ధన్ గౌడ్ ను కాటారం మండల జర్నలిస్టులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరిగెల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, గాదె రమేష్,కాయిత తిరుపతి,కుడుదుల కిష్టయ్య, ఈర్నాల సుమన్,గోనే సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ - ప్రజలు సహకరించాలి: ఈడీఎం ప్రశాంత్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 15 నవభూమి:** రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవలు, మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించేందుకు శనివారం జిల్లా డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి ఎం రఘుపతి మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈ-సేవ సెంటర్, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయరాదని, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాల్లో ఏదైనా సమస్యలు ఎదుర్కొంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలతో మాట్లాడిన సందర్భంగా, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని, అందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.






## నవభూమి పత్రికలో వచ్చిన వార్తలకు స్పందన

**మహాముత్తారం ఫిబ్రవరి15 నవభూమి:** నవభూమి పత్రికలో ఫిబ్రవరి 10వ తేదీన గొల్లపల్లి గ్రామంలో ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు అనే వార్తను ప్రచురించగా అధికారులు స్పందించారు. గొల్లపల్లి గ్రామంలో మరుసటి రోజు నుండి ట్యాంక్ నీళ్లు సరఫరా అవుతున్నట్లుగా గ్రామస్తులు నవభూమి పత్రికకు సమాచారం అందించారు. గ్రామ సమస్యలపై స్పందించిన అధికారులకు, నవభూమి పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.


గొల్లపల్లి గ్రామంలో.. ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు

మహాముత్తారం ఫిబ్రవరి10 నవభూమి: మహాముత్తారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వారం రోజుల నుండి ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గారం అశోక్, ముగ్గులూరి రాజు, గోగు రవీందర్ మరియు తదితర గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. గ్రామస్తులకి ప్రైవేటు వ్యక్తుల బోర్ నీళ్లు వాడుకుంటున్నామని వారం రోజుల నుండి ట్యాంక్ నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. మండల ఉన్నతాధికారులు స్పందించి గొల్లపల్లి గ్రామంలో వెంటనే ట్యాంక్ నీళ్లు వచ్చే విధంగా సహకరించాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

నవభూమి epaper.navabhoomi.in 11 Feb 2025 - Page 2

## బంజారా సమాజ సమగ్రాభివృద్ధికి సేవాలాల్ కృషి ఎనలేనిది

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** జిల్లాలోని కొడకండ్ల మండలం పెద్దబాయి తండాలో శనివారం నిర్వహించిన సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకల్లో పాలకుర్తినియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో నాయకులుపాల్గొన్నారు.

## కరెంటు ఉచ్చులు పెడితే కఠిన చర్యలు

### నలుగురు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన పోలీసులు

**కాటారం,ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలో పంట పొలాల కోసం కాని,అడవిలో జంతువుల కొరకు గాని కరెంటు తీగలు (ఉచ్చులు)అమర్చినట్లైతే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందని కాటారం ఎస్ఐ మ్యా క అభినవ్ తెలిపారు. శనివారం రోజున గుండ్రాత్ పల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చి కాటారం తహసీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేసారు.జంతువులకు కరెంటు తీగలు పెట్టినచో రెండు లక్షలు రూపాయల జరిమాన విధించే విధంగా తహసీల్దార్ ముందు బైండోవర్ చేసారు.ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు ఫారెస్ట్ అధికారులు కూడా పాల్గొన్నారు.





### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితంగానే-

# తూనికాకు టెండర్లకు ఆహ్వానం

◆ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**మహాముత్తారం ఫిబ్రవరి15 నవభూమి:** తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (%టూ+టా%) పోరాట ఫలితంగానే రాష్ట్రంలో తునికి టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించిందని తునికాకు సేకరణదారులకు ఉపాధి దొరకబోతుందని జిల్లా ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. జనవరి నెల అయిపోయిన తునికకు కొనుగోలు టెండర్లను పిలవకపోవడంతో, సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ అరణ్య భవన్ ఎదుట ధర్నా నిర్వహించి సిసిఎఫ్ డోబ్రేరియల్ గారికి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇచ్చి ప్రభుత్వాన్ని వత్తిని చేయడం ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి తునికాకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు తెలియజేసిందని అన్నారు.14 ఏజెన్సీ జిల్లాల్లో 196 యూనిట్ల పరిధిలోని గిరిజనులు ఇతర పేదలు వరి తర్వాత రెండో పంటగా తునికాకు సేకరణ పై ఆరు లక్షలకు పైగా, బీడీ పరిశ్రమపై ఏడు లక్షల మందికి పైగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు, ఇన్ని లక్షల మంది ఉపాధి కల్పించే సహజమైన పంట నిర్లక్ష్యానికి గురి కావడం రాష్ట్ర ప్రభుత్వ%శీ% పేదలకు ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధి లేకపోవడం ఒకటైతే, కేంద్ర బిజెపి సర్కారు కుట్రపూరితంగా అటవీ హక్కుల చట్టాన్ని తూట్లు పొడుస్తూ, చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణకు కూడా అడ్డుపడడం దారుణమని మండిపడ్డారు, కార్పొరేట్లకు అడవులను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఆదివాసులను పాలకులు క్రమంగా అడవులకు దూరం చేస్తున్నారని ఎండగట్టారు. ఫిబ్రవరి మొదటి వారంలోని పోలింగ్ కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండే చేయలేదు, ఇప్పటికైనా వెంటనే (ప్రూనింగ్) కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాలని అదేవిధంగా నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న రూపాయలు 18 లక్షల తునికాకు సేకరణ దారులకు వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా తునికాకు సేకరణ దారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించాలని, యాభై ఆకుల కట్ట రేటు ఆరు రూపాయలకు పెంచాలని లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు అదేవిధంగా కళ్ళేదారుల కమిషన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు





**కాటారం,ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:**కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల కాటారంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన గురుకులాల డిసీఓ,ప్రిన్సిపల్ అయిన ఎచ్. రాజేందర్ మాట్లాడుతూ 1739 ఫిబ్రవరి 15 న అనంతపురం జిల్లా రాంజినాయక్ తండాలో భీమనాయక్ ,ధర్మినిబాయి దంపతులకు జన్మించిన శ్రీ సంత్ సేవాలాల్ సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎదిగిన గొప్ప మహానుభావుడు, మనిషి మనీషిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శ ప్రాయం అని విద్యార్థులు ఆచరించాలి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.పూజారిగా వ్యవహరించిన గుగులోతు హరిపుషన్ భోగ్ భండారో కార్యక్రమాన్ని వారి సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.అధ్యాపక,ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ 10 కోట్ల బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ చూపిన బాటలో నేటి బంజారా సమాజం నడుస్తూ లిపిని సైతం ఏర్పరచుకొని విలక్షణమైన దుస్తులు,ఆభరణాల తో ఒక ప్రత్యేకమైన జీవన విధానాన్ని కొన సాగిస్తూ ప్రకృతి సిద్ధంగా జీవిస్తున్నాం అని వివరించారు.ఈ కార్యక్రమంలో డి సి ఓ/ప్రిన్సిపాల్ ఎచ్.రాజేందర్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య,డిప్యూటీ వార్డెన్ నరేష్,భూక్య రాజు,నరసింహ సర్దార్ సింగ్,స్వాతి అధ్యాపక ఉపాధ్యాయ,పీడీ పిఈటి కోచ్ బృందం, బోధనేతర సిబ్బంది వీరయ్య,మల్లయ్య,పెండ్యాల సత్యనారాయణ,మధు,శీను,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సారోత్తం రెడ్డి గెలుపుకై భాజపా నాయకుల ప్రచారం

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి.

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 15** ఉమ్మడి నల్లగొండ -వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ పాలకుర్తి మండలం కేంద్రంలోని సుధా హై స్కూల్ ,ప్రగతి, సిద్ధార్థ విద్యాలయంలో స్థానిక మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పులి సర్వోత్తమ్ రెడ్డి గారు 317 జీవో మరియు ఉపాధ్యాయుల జీతభత్యాలపై అనేకమార్లు ఉద్యమించారని, అదేవిధంగా ప్రైవేట్ విద్యా రంగంలో బడ్జెట్ స్కూళ్ల కొరకు అనేకమార్లు ఉద్యమించారని, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది అని వారిలో ఆర్థిక అభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి సరొత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు కాబట్టి ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు ,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు రవికుమార్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు నూనావత్ శంకర్,యువ మోర్చ నాయకులు అమరేందర్,నవీన్ రెడ్డి, భాస్కర్, ఉపాధ్యాయులు మరోజు భాస్కర్,శ్రీనివాస్,సతీష్,దామోదర్,రజిత,తదితరులు పాల్గొన్నారు..

